విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

గురువారం 3 అక్టోబరు, 2024. 4 పేజీలు

సోమేశ్వర ఆలయాన్ని సందర్శించిన ఆర్‌జెసి

37

విశాలాంధ్ర-అనంతసాగరం : అనంత సాగరం మండలం సోమశిల గ్రామంలోని సోమేశ్వర ఆలయాన్ని బుధవారం దేవదాయ శాఖ రాయలసీమ జాయింట్ కమిషనర్, చంద్రశేఖర్ ఆజాద్ పరిశీలించారు. తొలిత ఆలయ ధర్మకర్తలు ఉప్పుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు అన్న వరపు రామకృష్ణ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనా రాయణరెడ్డి ఆదేశాల మేరకు సోమేశ్వర పునర్నిర్మాణ మ్యాప్ ను ఆర్ జె సి పరిశీలించారు. ప్రస్తుతం శివాల యంలో చేర్పులు మార్పులు పై ఆలయ అధికారులతో ఆయన చర్చిం చారు. మార్పులు , చేర్పులు పై రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి రామనారాయణరెడ్డి తో చర్చిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ జనార్దన్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఇంజనీర్ మురళి, సపతి సురేంద్ర, సోమశిల ఏవో ప్రసాద్ రెడ్డి, ఇన్స్పెక్టర్ చైతన్య, పాల్గొన్నారు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే జాతిపితకి అసలైన నివాళి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : పరిసరాలనుపరిశు భ్రంగాఉంచడమే జాతి పిత మహాత్మాగాంధీజీకి అసలైన నివాళి అవుతుందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జయంతి స్వచ్ఛభారత్ దివస్ సందర్భంగా స్వచ్ఛతా హి సేవ ముగింపు కార్యక్రమాన్ని కస్తూర్బా కళాక్షేత్రంలో జిల్లాయంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ , జాయింట్ కలెక్టర్ కార్తీక్, నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ, ఇతర అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆనంద్ జ్యోతి ప్రజ్వలన చేసి, బాపూజీ చిత్ర పటానికి పుష్పాలంకరణచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదుపరి ఆహుతులతో స్వచ్ఛత హి సేవ ప్రతిజ్ఞను జిల్లా కలెక్టర్ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ గత15 రోజులనుండి జిల్లాలో స్వచ్ఛత హిసేవ కార్యక్రమాలను ప్రజలందరి సహకారంతో చక్కగా నిర్వహించు కున్నామన్నారు. జిల్లాలోని పదివేల ఆవాసాల్లో గుర్తించిన చెత్త,మురికి కూపాలను నాలుగు వేలమంది కార్మికులు సేవలను ఉప యోగించు కుంటూ లక్షమంది ప్రజల భాగస్వామ్యంతో శుభ్ర పరిచా మన్నారు. ఇందులో తమ సహాయ సహకారాలు అందించినటువంటి మున్సిపల్, పంచాయతీరాజ్, విద్యాశాఖల సిబ్బందితోపాటు వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారం అపూర్వమన్నారు. 2014లో స్వచ్ఛభారత్ మిషన్ ప్రారంభమైనప్పటి నుండి పరిశుభ్రత కార్యక్రమాల్లో జిల్లాఘనమైన చరిత్రను సొంతం చేసుకుందన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో బహిరంగ బహిర్భూమికి ఆస్కారం లేకుండా టాయిలెట్స్ నిర్మాణం చేయడమే కాకుండా వాటిని ఉపయోగించడంలో రాష్ట్రంలోనే జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఇందుకు సహకరించిన ప్రజలు, స్వచ్ఛంద సంస్థల వారికితమ కృతజ్ఞతలన్నారు. ఇదిఒక పునాదిగా చేసుకొని భవిష్యత్తులో ఎక్కడా చెత్తాచెదారంలేకుండా పరిశు భ్రంగా ఉంచాలనే ఆలోచనప్రజలందరిమనసుల్లో ఉండాలన్నారు. కేవలంపరిసరాలపరిశుభ్రతప్రభుత్వ బాధ్యత నిభావించకుండా ప్రజలందరూ స్వచ్ఛందంగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు

2

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

4290 మంది కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి:కార్మిక సంఘాల ఐక్యవేదిక

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు జిల్లా వామపక్ష కార్మిక సంఘాలఆధ్వర్యంలో విశాఖఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ ఆపాలని నిరసన ర్యాలీ చేపట్టడం జరిగింది. నెల్లూరు నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ వద్ద ఏఐటీయూసీ, సిఐటియు, ఇఫ్టియు ఏఐఎఫ్టి యుల ఆధ్వర్యంలో జరిగిన నిరసన ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ 32 మంది ప్రాణ త్యాగాలతో విశాఖ స్టీల్ ప్లాంట్ ను నిర్మించు కుంటే ఈరోజు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ నరేంద్ర మోడీ ప్రభుత్వంనాలుగు లక్షల కోట్లు విలువ చేసేవిశాఖ స్టీల్ ప్లాంట్ నిఅదాని,అంబానీ ఫోక్సో కంపెనీలకు అంటగట్టాలని అక్కడ పనిచేస్తున్న 4,000 మంది పైగా కార్మికులను అనేక విధాలాగా హింసిస్తూ ఉన్నారని తెలిపారు.దాదాపు 13 నెలలనుండి అక్కడ పోరాటంచేస్తుంటేకేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నిలుత్తినట్లుగా వ్యవహరిస్తు న్నాయని వెంకటసుబ్బయ్య ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ స్టీల్ ప్లాంట్ అమ్మకాన్ని వ్యతిరేకిస్తుందని కచ్చితంగా కేంద్రంపై దీనిపైన ఒత్తిడి తీసుకొస్తామని ఎన్నికలలో హామీలు ఇచ్చారు కానీ అవి నేటికీ అమ్ములు జరగలేదు. విశాఖ స్టీల్

2లో

జిల్లా స్థాయి క్రీడలకు ఆర్ సియం విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-బిట్రగుంట: స్కూలుగేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 విభాగంలో జిల్లాస్థాయిలో పోటీపడేందుకు తమ పాఠశాల విద్యార్థులు పీట్లసుమంత్ , పీట్లప్రణీత ఎంపికైనట్లు బోగోలురోమన్ క్యాథలిక్ మిషన్ పాఠశాలవ్యవహారకర్త సిస్టర్ ఆంటోనేట్, ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ గీతకుమారి, వ్యాయామ ఉపాధ్యాయుడు స్టీవెన్ మార్క్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరవ తరగతి చదువుతున్న సుమంత్ ఫుట్బాల్ మరియు జిమ్నాస్టిక్ క్రీడలకు ఎంపిక కాగా 8వ తరగతి చదువుతున్న ప్రణీత కోకోకు ఎంపికయ్యారన్నారు. క్రీడలలో మరింత రాణించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పాఠశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించింది.

లోపలి పేజీలలో....

మహాత్ముని స్ఫూర్తితో స్వచ్ఛ నెల్లూరు సాకారానికి కృషి ..... 4లో

కాలానుగుణంగా అన్ని లెక్కలు తేలుతాయి: టిడిపి ... 3లో

నైపుణ్య శిక్షణ ద్వారా మంచి జీవితం:ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర -బ్యూరో నెల్లూరు: వృత్తి నైపుణ్య శిక్షణ ద్వారా భవిష్యత్తులో మంచి జీవితం ఉంటుందనినెల్లూరుపార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు.నెల్లూరు నగరం బుజబుజ నెల్లూరు సమీపంలోని కేంద్ర కారాగారంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఖైదీల సంక్షేమ దినోత్సవంలో జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. కలెక్టర్,ఎస్పీ తో కలిసి సెంట్రల్ జైలులో నిర్వహిస్తున్న ఖైదీల వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. ఖైదీలు తయారు చేసిన వస్తువులను పరిశీలించి అభినందనలు తెలియజేశారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా జైలులో మొక్కలు నాటారు. అనంతరంవేమిరెడ్డిప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూస్వచ్ఛత అనేదిఒక్క రోజుకే పరిమితం కాదని, అది మన జీవితంతో భాగం కావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం కింద దేశ వ్యాప్తంగా 66 లక్షల మొక్కలు నాటించిందన్నారు. తప్పులు ఎవరూ కావాలని చేయరని, క్షణికావేశంలో అనుకోకుండా కొన్ని జరుగుతుంటా యన్నారు. తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకు సాగితేనే మంచి జీవితాన్ని జీవించగలరని తెలిపారు. మనం ఎదగడానికి అనేక అవకాశాలు బయట ఉన్నాయని, ఇక్కడ వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం ద్వారా నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. వీటి ద్వారా బయట ఉత్తమ జీవితం జీవించేందుకు అవకాశం ఉందన్నారు.అదే విధంగా సెంట్రల్ జైలులోఖైదీలసంక్షేమం కోసం విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోఅనేక కార్యక్రమాలు నిర్వహించామని, గత పాతికేళ్లుగా ఖైదీల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామన్నారు. అలాగే ప్రస్తుతం ఖైదీల సౌలభ్యం కోసం5 లక్షల విలువైన15 కొత్త టీవీలుఅందిస్తున్నామని అన్నారు. జైలులో ఉన్న ఖైదీలందరూ తమకు ఆసక్తి ఉన్న ఏదో ఒక వృత్తి నేర్చుకుంటే జైలు నుంచి విడుదలైనతర్వాత స్వయంగాఉపాధిపొందవచ్చని జిల్లా కలెక్టర్ వివరించారు. జైలులో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. శిక్షాకాలం పూర్తి అయిన తర్వాత ఖైదీలందరూ సమాజంలోతమకుటుంబాలతో గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేందుకు సత్ప్రవర్తనతో జీవించాలని ఎస్పీ కృష్ణ కాంత్ ఆకాంక్షించారు. ఖైదీలసంక్షేమం కోసం ఎప్పుడూ కట్టుబడి ఉంటామని వ్యాఖ్యానించారు. అనంతరం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ని జైలుసూపరింటెండెంట్ రాజారావ్ సత్కరించి జ్ఞాపికను అందించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాటంరెడ్డి రవీంద్రరెడ్డి, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి,మురళి, ఇతర ముఖ్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జాతిపితకి అసలైన నివాళి: కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)జాయింట్ కలెక్టర్ .కార్తీక్ మాట్లాడుతూ జిల్లాలో స్వచ్ఛతహి సేవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించిన అందరికీ ధన్యవా దాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, జడ్పీ సీఈవో ఖాదర్ బాషా,సర్వ శిక్షఏపిఒఉషారాణి, డ్వామా, ఐసిడిఎస్ పీడీలు గంగాభవాని, హేనా సుజన్ లతో పాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులుడాక్టర్రామకృష్ణ, సిహెచ్ రమణయ్య, పీవీ నర్సారెడ్డి,శివప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను

(మొదటి పేజీ తరువాయి) ప్లాంట్లో పనిచేస్తున్న కాంట్రాక్టర్లను అదేవిధంగా కార్మికులను అర్ధరాత్రి 4290 మందిని వాళ్ళ పాసులను రద్దు చేయడం దారుణమని వారు తెలిపారు. ప్రభుత్వంఒకపక్క ప్రైవేటీకరణ చేయడం లేదు అని కేవలం అక్కడున్న స్థలాలు మాత్రం ప్రైవేటు పరం చేస్తున్నామ్ అని,అక్కడున్న ఫ్యాక్టరీలు కంపెనీలు చేయటం లేదని చెప్తు బిజెపి ప్రభుత్వం దొంగ దెబ్బతీస్తున్నారని వెంకటసుబ్బయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులుకే ఆంజనేయులు పి శంకర్ కిషోర్, ఎం అంకయ్య, ముక్తి యార్, సిఐటియు నాయకులు అజయ్ కుమార్, ప్రసాద్, నాగేశ్వరరావు, పెంచే నరసింహులు, ఐఎఫ్టియు నాయకులు సాగర్, రాంబాబు స్టీల్లో సీనయ్య,ఏ ఎఫ్ టు యు నాయకులు యనదయ్య,శరవన్ పాల్గొన్నారు

ఘనంగా గాంధీ జయంతి

విశాలాంధ్ర– కావలి: అక్టోబర్ 2,బుధవారం కావలి లోని ట్రాంక్ రోడ్డు లోని గాంధీ మహాత్ముని విగ్రహానికి స్థానిక వెంగళరావు నగర్ లో ఉన్నటువంటి శ్రీపొట్టిశ్రీరాములు పురపాలక ఉన్నత పాఠశాల 10 ఆంధ్ర నాయానిట్ ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎన్.సి.సి. అధికారి తిప్పిరెడ్డి కొండారెడ్డి కేడేట్స్ ని ఉద్దేశించి మాట్లాడుతూ ,ఇది గాంధీ నూట యాభై ఐదవ జయంతి అని,అహింస,సత్యం అనే ఆయుధాల తో మనకు బ్రిటీష్ వారి నుండి స్వాతంత్ర్యం త్వరగా వచ్చేదానికి కృషి చేశారన్నారు ఈ కార్యక్రమం అనంతరం స్వచ్ఛతే హీ సేవ ముగింపు కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణాన్ని కాడేట్స్ శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో జీవశాస్త్ర అధ్యాపకులు అంజాద్ అలీ మరియు ఎన్.సి.సి. కేడట్స్ పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయంలో గాంధీ జయంతి

విశాలాంధ్ర–కావలి: కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి ఆదేశాలమేరకు కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు పోట్లూరి శ్రీనివాసులు, తిరివీది ప్రసాద్, జనిగార్ల మనోహర్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన శాసనసభ్యులు గాన్దేయమర్గాన్ని అవలంబిస్తూ కావలి అభివృద్ధికి బాటలు వేస్తున్నారని, బ్రహ్మం చెప్పినట్లు కావలిని కనకపట్నం దిశగా కావ్య పరుగులు తీయిస్తున్నారని, కాబట్టి ప్రజలందరు కావ్య క్రిష్ణారెడ్డికి ఎల్లప్పుడు అండగా వుండాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కావలి టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళిక బద్ధతే ప్రకాశం ఖ్యాతి

32

విశాలాంధ్ర–కందుకూరు రూరల్: యాజ మాన్యం,అధ్యాపకులు,సిబ్బంది,విద్యార్థులు సంయుక్తంగా ప్రణాళిక బద్ధంగా చేస్తున్న కార్యాచరణ వల్లనే ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ రాష్ట్రస్థాయిలో గణతికె దక్కిందని ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్.రవికుమార్ పేర్కొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా ఫస్ట్ ఇయర్ విద్యార్థులు ఘనంగా ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనలో ప్రకాశం యాజమాన్యం రాజీలేని ధోరణితో ఉండడం విశేషం. అన్ని డిపార్ట్ మెంట్ ల ప్రయోగశాలల పరిపూర్ణత, నిర్వహణలో ఆయా శాఖలకు అందిస్తున్న సహకారం ఎనలేనిదని ప్రిన్సిపాల్ ప్రశంసించారు కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ సకల రంగాల ప్రవీణులు ప్రకాశం విద్యార్థులని అభివర్ణించారు. 24 గంటలు అధ్యాపకులు, యాజమాన్యం విద్యార్థులకు అందుబాటులో ఉండటం ప్రకాశం ప్రత్యేకంగా ఇంద్రాదేవి పేర్కొన్నారు. ఫస్ట్ ఇయర్ విద్యార్థులు యష్మిత, భార్గవి బృందాలు ఎవరింటి ఆడబిడ్డ, ఒసేయ్ రాములమ్మ పాటలకు కోలాటం ఆడారు. లక్ష్మీ దివ్య నన్నారే నన్నారే సినిమా పాటకు చేసిన డ్యాన్సు అందరినీ ఆకట్టుకుంది. ఆర్ అండ్ డి డీన్ డాక్టర్ ఎం లక్ష్మణరావు మాట్లాడుతూ భవిష్యత్తు అంతా పరిశోధనకు ప్రాధాన్యత లభిస్తుందన్నారు. కాలేజీ యాజమాన్యం పరిశోధనాత్మకాంశాలపై దృష్టిని పెంచేందుకు మౌలిక వసతులను పెంచడంతో పాటు బోధకులకు కూడా నిష్ణాతులైన వారిని నియమిస్తుందన్నారు. సామాజిక బాధ్యతతో కూడిన పరిశోధనలపై దృష్టి పెట్టి ప్రజోపయోగంగా ఇంజనీరింగ్ డిగ్రీని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. ఇంజనీరింగ్ విద్యను పటిష్టపరిచేందుకు కరస్పాండెంట్ రామయ్య చేస్తున్న సేవలను కొనియాడుతూ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ సూరియా, డాక్టర్ శైలేష్, జి.ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కాలేజీ అకడమిక్ ఇన్ చార్జి ఎస్. ఎన్.మీరావలి, ఆషాజ్యోతి, సులోచన, బాల బ్రహ్మచారి, ఇంగ్లీష్ అధ్యాపకులు శ్రీనివాస్, మధు, రజాక్, శైలజ, సుధారాణి విద్యార్థులు పాల్గొన్నారు.

గాంధీజీ స్వరాజ్యం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

- మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు అల్లం హనుమంతరావు

విశాలాంధ్ర – దగదర్తి : గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు అల్లం హనుమంతరావు పేర్కొన్నారు. బుధవారం దగదర్తి మండలం యలమంచిపాడులో జరిగిన గాంధీ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం 13,326 గ్రామ పంచాయతీల్లో ఒకేరోజు గ్రామసభలు నిర్వహించి ఉపాధి పనులకు ఆమోదం తీసుకోవడం జరిగిందన్నారు. గ్రామాల్లోని ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని, గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. 100 రోజుల కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

ఘనంగా బాపూజీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర–ఉదయగిరి: పట్టణం తో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఎం సుభద్ర గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఎంపీడీవో కార్యాలయంలో ఇన్చార్జ్ ఎంపీడీవో శ్రీనివాసరాజు పోలీస్ స్టేషన్ లో ఎస్సై సీనయ్య ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ షేక్ మస్తాన్ వలి సిడిపిఓ కార్యాలయంలో సిడిపిఓ పచ్చ లావణ్య శ్రీ గౌతమ్ రెడ్డి ప్రభుత్వ వైఎస్ఆర్ కళాశాలలో డీన్ డాక్టర్ జి.కృష్ణారెడ్డి బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సత్యం అహింస మార్గంలో దేశానికి స్వతంత్రం సాధించిన మహనుభావుడు బాపూజీ మహాత్మాగాంధీని కొనియాడారు ఆయన జీవితం ఈ తరం యువతకు ఆదర్శం కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు

బిజెపి నాయకుల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి

విశాలాంధ్ర–బుచ్చిరెడ్డిపాలెం: బుచ్చిరెడ్డిపాలెం బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ లో భారతీయ జనతా పార్టీ నాయకులు మహాత్మా గాంధీ జయంతి జరుపుకున్నారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ అధ్యక్షులు రామిశెట్టి మోహన్ బాబు ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డిపాలెంలోని ముంబై రోడ్ రాజ్ కిషోర్ థియేటర్ వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి, ఆటోనగర్లో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా రోడ్లు శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు, పల్నాడు జిల్లా ఇంచార్జ్ కొక్కిర శ్రీనివాస్ పాల్గొన్నారు. కొక్కెర శ్రీనివాస్ మాట్లాడుతూ గాంధీ జయంతి రోజు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.

మండల కార్యాలయాల్లో మహాత్మా గాంధీకీ ఘన నివాళులు

విశాలాంధ్ర– రాపూరు: రాపూరు మండల కార్యాలయలలో గాంధీజయంతి సందర్భంగా బుధవారం ఘన నివాళులు అర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల సీనియర్ అసిస్టెంట్ చంద్రా అధ్వార్యాన రాపూరు మండల తెలుగు దేశం అధ్యక్షులు దందోలు వేంకటే శ్వర రెడ్డి,నాయకులు పరందామ రెడ్డి,మండల పరిషత్ సిబ్బంది, తాహసిల్దార్ కార్యాల సిబ్బంది, మండల టిడిపి అధ్యక్షులు మ హాత్మాగాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు లర్పం చారు.రాపూరు లో పోలీస్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ,ఎస్ ఐ వెంకట్ రాజేష్ సిబ్బందితో కల సి మహా త్మాగాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు రాపూరు లోని అగ్ని మాపక కార్యా లయంలో ఫైర్ అధికారి సిబ్బందితో కలిసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.

ముగిసిన స్వచ్ఛతహి సేవా కార్యక్రమం

విశాలాంధ్ర– కావలి : కావలి విక్రమ సింహపురి యూనివర్సిటీ కాలేజీ చేపట్టిన 15 రోజుల స్వచ్ఛత హి సేవ ప్రచార కార్యక్రమం బుధవారంతో ముగిసింది. గాంధీ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వ యువజన శాఖ ఇచ్చిన పిలుపుమేరకు కళాశాలలోని ఎన్ఎస్ఎస్ విభాగం స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని గత నెల 17 నుండి ఈ నెల రెండవ తేదీ వరకు నిర్వహించడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో స్వచ్ఛత ప్రాధాన్యతను తెలిపే వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గత నెల 17 వ తేదీన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వీరారెడ్డి ప్రారంభించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపక అధ్యాపకేతర బృందం ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ పి శ్రీనివాస్ మరియు డాక్టర్ ఎం సుశీల నిర్వహించడం జరిగింది.

ఒకరు జాతిపిత, మరొకరు ఆదర్శనేత

విశాలాంధ్ర– కావలి : డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో జాతిపిత గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా కావలి శాంతినగర్ లోని జెమ్స్ చిల్డ్రన్ గర్ల్స్ హౌమ్ లో ఎక్సైజ్ సి.ఐ శ్రీనివాసులు, డాక్టర రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి,డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి,హెూమ్ నిర్వాహకులు మార్క్ ఘనంగా నివాళులు అర్పించారు. భారతరత్న, భారత దేశ రెండవ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి దేశాన్ని ప్రగతిపథంలో నడిపించిన విజన్ ఉన్న వ్యక్తి అని , లాల్ బహదూర్ శాస్త్రి మహాత్మా గాంధీ యొక్క రాజకీయ బోధనలచే తీవ్రంగా ప్రభావితమయ్యారని,రైలు ప్రమాదానికి నైతిక బాధ్యత వహిస్తూ తన మంత్రి పదవికి రాజీనామా చేసిన ఆదర్శ వ్యక్తి శాస్త్రిగారని నివాళులు అర్పించారు.

జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళులు

విశాలాంధ్ర– కందుకూరు రూరల్: సత్య అహింసలు మూర్తి భవించి, ప్రభ వించిన మహాత్మా గాంధీ 55వ జయంతి సందర్భంగా కందు కూరు వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. విశ్వ మంతా ఖ్యాతినొందిన మహాత్మా గాంధీ శాంతియుతంగా స్వాతంత్ర సమపొన్నడనకు పోరాడిన మహాత్ముడు గాంధీజీ. ఉన్నత ఆదర్శాలను పాటించిన జాతిపిత స్ఫూర్తి అందరికీ ఆమోదయోగ్యమని ఈ సందర్భంగా కొనియాడారు. ముందుగా జాతిపిత గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు షేక్ రఫీ, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రేణమాల అయ్యన్న, జెసిఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్, సచివాలయం కన్వీనర్లు గల్లా వెంకటేశ్వర్లు, షేక్ రహీమ్,షేక్ బికారి, నాగరాజు, ప్రసన్న కుమార్, మాల్యాద్రి పాల్గొన్నారు.

కాకాణిని కలిసిన గోవిందరాజుపురం యూత్

విశాలాంధ్ర -మనుబోలు: మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన శుభ సందర్భంగా ఆయన ని వాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి గోవిందరాజుపురం యూత్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సేవాదళ్ జిల్లా సెక్రెటరీ గుంజి రమేష్ గుత్తికొండ బ్రహ్మయ్య ,మాడా రామకృష్ణ ,కంటే సాయి తేజ ,మాడ రాజా , రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలో పింఛన్ అందించిన విఏవో

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: ఇటీవల విజయవాడలో వలేటివారిపాలెం మండలం లోని అంక భూపాలపురం గ్రామానికి చెందిన పెగడ మాల్యాద్రి బైపాస్ సర్జరీ చేయించుకుని విజయవాడలో ఇంటికే పరిమితమైన మాల్యాద్రికి అంకభూపాలపురం సచివాల యం విఏఓ నాగరాజు తన సొంత ఖర్చులతో బుధవారం 6 గంటలకు విజయ వాడ వెళ్లి పెన్షన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

నేటి నుండి పెంచలకోనలో దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మండలం లోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోన క్షేత్రంలో ఈ నెల 3 వ తేది నుండి 12 వ తేది వరకు దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు నిర్వహించడం జరుగు తుందని ఆలయ ఉపకమిషనర్ మరియు కార్యా నిర్వాహకాదికారి శ్రీనివాసులు రెడ్డి తెలియజెసారు. ప్రతిరోజు నవకలశ స్నపనం, ఆది లక్ష్మి అమ్మవారికి వస్త్ర సమర్పణ పుష్పాలంకరణ 3 వతేది గురు వారం సౌభాగ్యలక్ష్మి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శిన మిస్తా రని అభిషేకాలు పలు పూజా కార్య క్రమాలు వుంటాయని 10 రోజులు 10 అవతారాలలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని,భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగ కుండా అన్ని సౌకర్యాలు కల్పించం డం జరుగుతుందని ఉపకమీషనర్ శ్రీనివాసులు రెడ్డి తెలియజెసారు.

గాంధీకి ఘన నివాళులు అర్పించిన బిజెపి పట్టణ శాఖ

విశాలాంధ్ర-కావలి: భారతీయ జనతా పార్టీ కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు కుట్టు బోయిన బ్రహ్మానందం ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని శివాజీ సెంటర్ నందు గల జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం మాట్లాడుతూ గాంధీ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో నివాళు లర్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి అసెంబ్లీ కన్వీనర్ సి వి సి సత్యం, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి మంద కిరణ్ కుమార్ కూరాకుల సవీంద్ర, ఉపాధ్యక్షులు సుందర్ శెట్టి సుజి, కోడూరు మురళీకృష్ణ, లక్కరాజు భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు మద్ది శెట్టి నరేంద్ర, మైనార్టీ మోర్చా పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్ భాష, ఎస్సి మోర్చా జిల్లా కార్యదర్శి మందా శ్రీనివాసులు, కిసాన్ మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి మంగమూరి వెంకట్ రెడ్డి,ముసునూరు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ జలదంకి వెంకటయ్య, మట్ట మల్లికార్జున సుధాకర్, గుడిపల్లి ప్రసన్న కుమార్, దేవండ్ల రాకేష్ పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కావలి: బుధవారం గాంధి జయంతిని పురస్కరిం చుకొని కావలి పురపాలక సంఘ కార్యాలయము నందు కమీషనరు జి.శ్రావణ్ కుమార్ గాంధీ పటానికి పూలమాల వేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు పురపాలక సంఘ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

కాలానుగుణంగా అన్ని లెక్కలు తేలుతాయి: టిడిపి

విశాలాంధ్ర -బిట్రగుంట: బోగోలు మండలంలో గత పాలకులు చేసిన అవకతవకలు, అక్రమాలలెక్కలు కాలానుగుణంగా తేలుతాయని, చేసినతప్పులు ఊరకేపోవని చట్టం తన పని తానుచేస్తుందని బుధవారం తెలుగుదేశం నాయకులు పేర్కొన్నారు. మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బోగోలు పట్టణ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, మాజీ ఎంపీటీసీ చిలకపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మంగళవారం వైసీపీ కన్వీనర్ వీరరఘు చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. గతంలో పూర్వీకులు రజకులు,క్షురకులు, యాదవులకు చాకిరిమాన్యాల కింద కొంతభూమిని కేటాయించారని,వాటిపై కాలానుగుణంగా వారివారసులకు రెవెన్యూరికార్డులలో హక్కు కల్పించారన్నారు. తనతాత గ్రామానికి పెద్దగొల్ల అయినందున ఆయనకుసర్వేనంబరు 89-2 లో కేటాయించిన ఎకరా 77 సెంట్లుభూమి కాలానుగుణంగా తనకుసంక్రమించి పాతికఏళ్ల క్రితమే పాసుబుక్ మంజూరు చేయడం జరిగిందన్నారు. కాలం చెల్లినబ్రిటిష్ కాలం నాటి డైగ్లాట్ చూపి అది గంగ మాన్యమని మసిబూసి మారేడుకాయ చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఈ విషయమై 10 సంవత్సరాలు వైకాపా ప్రభుత్వంలో నిగ్గు తేల్చకుండా నిద్రపోతున్నారా? అనిప్రశ్నించాడు. మరలాఈ విషయమైఅవాస్తవాలు మాట్లాడితే చట్టపరమైనచర్యలు ఎదుర్కోవలసివస్తుందని హెచ్చరించాడు. పై కార్యక్రమంలో ఆయనతోపాటు తెలుగుదేశం నాయకులు గనిపినేని నాగరాజు, పోతల సీనయ్య, బోగిరి ప్రభాకర్, గోచిపాతల సందీప్, మాకా, అరుణమ్మ, పార్వతి తదితరులు ఉన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: బుచ్చి నగరపంచాయితీ కార్యాలయం నందు కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఆద్వర్యంలో గాంధీ జయంతి పురస్కరించుకుని 'స్వచ్ఛతా హి సేవా ముగింపుగా పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం నిర్వహించారు.అనంతరం ప్రభుత్వ కార్యాలయాలు క్లీన్ చేయడం, స్పెషల్ సానిటేషన్ లో భాగంగా పబ్లిక్ ప్లేస్ లు శు బ్రపరచడం, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పరిశుభ్రంగా ఉంచడంలో అంకితభావంతో కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. .చివరిగి పారిశుద్ధ్య కార్మికులకు శుభాకాంక్షలు తెలిపుతూ స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని ముగించారు.తదుపరి మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకుని మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలు స్మరించుకోని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమాలలో సచివాలయం సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది, మెప్మా సిబ్బంది మరియు నగర పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి సీఐ

విశాలాంధ్ర-ఉదయగిరి: మండలం లోని ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని స్థానిక సీఐ వెంకటరావు పేర్కొన్నారు బుధవారం స్థానిక సీఐ కార్యాల యంలో ఆటో డ్రైవర్లతో సమావేశం జరిగింది సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఆటోలను నడుపు కోవాలని సూచించారు. ఆటోలో డ్రైవర్లకు పక్కన ప్రయాణికులను కూర్చో పెట్టుకోకూడదన్నారు. పరిమితికి అనుగుణంగా ప్రయాణికులను ఎక్కించుకోవాలన్నారు. పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు ఎక్కడపడితే అక్కడ ఆటోలు ఆపరాదని అన్నారు ప్రతి ఆటో డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్ యూనిఫారం కలిగి ఉండాలని అన్నారు.

వివిధ దేవాలయలలో దసరా శరన్నవ రాత్రి వేడుకలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు లోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో శ్రీ వాసవి కన్యకా పర మేశ్వరి దేవికి,శ్రీ రాపూరమ్మ తల్లి దేవాల యంలో శ్రీ రాపూరమ్మకి, రాపూరు మం డలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పోతు కొండ అం కాళమ్మ ఆలయంలోని శ్రీ అంకళ మ్మ తల్లికి ఈ నెల 3 వతేదినుండి 12 వ తేది వరకు 10 రోజులు 10 అవతారాలలో అమ్మవార్లు భక్తు లకు దర్శినమిస్తారు.3 వతేది గుర వారం అమ్మవారుకు అభిషేకాలు ప్రత్యేక పూజలు, పూలలంకరణ లతో పండితుల వేదమంత్రాల నడు మ అత్యంత వైభవంగా జరుగు తుంది.

అక్రమ మద్యం పట్టివేత

విశాలాంధ్ర -అనంతసాగరం : అనుమతి లేకుండా ఇంట్లో మద్యం నిల్వచేసిన వ్యక్తిపై బుధవారం కేసు నమోదుచేసినట్లు అనంతసాగరం ఎస్సై సూర్య ప్రకాష్ రెడ్డి తెలిపారు. వివరాల్లోకెళ్తే అనంతసాగరం మండల కేంద్రంలో బద్వేల్ ట్రన్నింగ్ సెంటర్ వద్ద నివాసం ఉంటున్న మన్నెం మహేష్ ఇంట్లో మద్యం నిల్వలు పెట్టి బ్లాక్ లో అమ్ముతున్నారననే సమాచారం అందడంతో సిబ్బందితో వెళ్లి తనిఖీ చేసి అక్రమంగా గోనె సంచిలో నిల్వఉంచివున్న 50 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇదిలాఉండగా బెల్ట్ షాపు దందా స్థానికంగా ఇంట్లోనే విచ్చలవిడిగా అధిక రేట్లతో మధ్యం అమ్మకాలు మూడు ఫుల్లులు ఆరు క్వార్టర్లుగా మారిందని, బెల్ట్ షాపు నిర్వాహకుల నుంచి సిబ్బంది నెలవారి మామూల్లు తీసుకుంటున్నారని స్థానికుల విమర్శలు కోడైకూస్తున్నాయి. అధికారులు అక్రమ మద్యం అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు మహిళలు వేడుకుంటున్నారు.

గాంధీ విగ్రహానికి ఘనంగా నివాళులు

విశాలాంధ్ర-కావలి: గాంధీ 155వ జయంతి సంద ర్భంగా జనసేన పార్టీ ఇంచార్జ్ అళహరి సుధాకర్ ఆధ్వర్య ములో జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొని పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతు. మనజాతి పిత గాంధీ 155వ జయంతి జనసేన పార్టీ తరుపున ఉమ్మడి ప్రభుత్వము తరుపున వారికి ఘన నివాళులు అర్పిస్తున్నాము అని, బాపూజీ కలలుకన్న గ్రామస్వరాజ్యం తప్పక ఉమ్మడి ప్రభుత్వం బిజెపి- జనసేన- టీడీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి ఆధ్వర్యములో తప్పక నెరవేరే దిశగా గ్రామ పంచాయితీ లను బలోపేతం చేస్తూ తద్వారా గ్రామాభివృద్ధి చేసే దిశగా పంచాయితీ శాఖ మంత్రివర్యులుగా కూడా పవన్ కళ్యాణ్ గ్రామ స్వరాజ్యం తప్పక సాధిస్తారు అని తెలిపారు. ఈ సందర్భంగా వారికి నాయకులు, జనసైనికుల తరుపున ఘన నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమ్ములో తిరుమలశెట్టి సుధీర్, %×u% ఇంచార్జ్ బాలు, వెంకయ్య,చంటి, సాదు శ్రీధర్, అగస్టిన్, శ్రీను, శివ, సుధాకర్, హజరతయ్య, లక్ష్మీనారాయణ, ఎన్. శ్రీను, స్వామి, మహేష్, ఏడుకొండలు, వెంకటేశ్వర్లు, బాలాజీ, పొట్టయ్య, అజయ్, వెంకయ్య, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఆధ్వర్యంలో హంగర్ ఫ్రీ వరల్డ్

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరులోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఆధ్వర్యంలో హంగర్ ఫ్రీ వరల్డ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని రంగనాయకుల స్వామి దేవస్థానం శివాలయం ఎదురుగా ఉన్న పూరి గుడిసెల్లో నివసిస్తున్న పేదలకు బుధవారం పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా నెల్లూరు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ మేనేజర్ మంగేష్ తివారి మాట్లాడుతూ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఆధ్వర్యంలో అట్టడుగు వర్గాల వారికి పిల్లలకు చదువు చెప్పించే కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. నెల్లూరులో కూడా ఒక విద్యా కేంద్రాన్ని పేద పిల్లలకు చదువు చెప్పిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా పేదలకు పౌష్టికాహారం కూడా అందజేస్తున్నామని వివరించారు. పేదలకు పౌష్టికాహారం, విద్య అందించడమే హంగర్ ఫ్రీ వరల్డ్ లక్ష్యం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్టోర్ హెడ్ ఎన్ టి సాహిల్, మార్కెటింగ్ మేనేజర్ గోకుల్, గోపి, ఫాసిన్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు

కరాటేలోనేషనల్ కు ఎంపికైన వీఆర్ఏ కుమార్తె

విశాలాంధ్ర -అనంతసాగరం : అనంతసాగరం మండల రెవెన్యూశాఖలో గ్రామ రెవెన్యూ సహాయకులుగా విధులు నిర్వహిస్తున్న బండి రామయ్య కుమార్తె తనుజ కరాటే విభాగంలో రాణించి నేషనల్ లకుఎంపికైనది. బండి తనుజ ఆత్మకూరు చైతన్య టెక్నో స్కూల్లో ఏడవ తరగతి చదువుతున్నది. రాష్ట్రస్థాయిలో రాజంపేటలో గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో కరాటే పోటీలు జరిగాయి. సీనియర్లను ఓడించి కరాటే భాగంలో ప్రతిభ నేషనల్ కు ఎంపిక అయినది. తనుజాకు కరాటే మాస్టర్ పి శ్రీనివాసులు కోచ్ గా వ్యవహరించారు. తనుజాకు ఢిల్లీలో జాతీయస్థాయిలో కరాటే భాగంలో పోటీ పడనున్నది. నేషనల్ కు తనుజ ఎంపిక కావడంతో తండ్రికి తగ్గ తనయురాలుగా శభాష్ అనిపించుకున్నది.

నేడు పంచాయతీ గ్రామసభ

విశాలాంధ్ర-ఉదయగిరి: స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో 15వ ఆర్థిక సంఘం నిధులు కేటాయింపు పై గ్రామసభ జరుగునని స్థానిక ఇంచార్జ్ ఈవోపీఆర్డి శేఖర్ మల బుధవారం ఓ ప్రకటనలు తెలిపారు గురువారం ఉదయం 10 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పావులూరి సామ్రాజ్యం అధ్యక్షతన జరుగునని తెలిపారు ఈ కార్యక్రమానికి వార్డు సభ్యులు ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని ఆయన కోరారు.

టిడిపి ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కొండాపురం: ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు మండలకేంద్రమైన కొండాపురంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను మండల కన్వీనర్ మామిళ్ళపల్లి ఓంకారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గాంధీ మార్గాన్ని అవలంబిస్తూ నియోజకవర్గ ని అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తున్నారని మెట్ట ప్రాంతాన్ని అభివృద్ధి అయ్యే దిశగా శాసనసభ్యులు సురేష్ ఆధ్వర్యంలో అభివృద్ధి రోజురోజుకు పరుగులు తీస్తున్నాయని తెలిపారు. నియోజకవర్గంలోనే ప్రజలు ఎల్లప్పుడూ శాంతితో ఉండాలని ప్రతి క్షణం వారి సమస్యల కోసం నియోజకవర్గ అభివృద్ధి కొరకు నిరంతరం పాటు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా తెలుగు రైతు కార్యదర్శి పోలినేని రమేష్ సర్పంచ్ మాచర్ల ఉపసర్పంచ్ వేములపాటి మణికుమార్ కిలారి నరేంద్ర నర్రా చెంచురామయ్య సుధాకర్ జనసేన పార్టీ నాయకులు ఆకుల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు

ప్రజా పంపిణీ కార్యక్రమం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-ఉదయగిరి: పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పేద ప్రజలకు అందిస్తున్న ప్రజా పంపిణీ కార్యక్రమాన్ని తాసిల్దార్ సుభద్ర బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలోని యూనియన్ రోడ్డు లో ఎండియు వాహనం ద్వారా లబ్ధిదారులకు రేషన్ సరుకులు అందిస్తున్న తీరును పరిశీలించారు. లబ్ధిదారులను సకాలంలో రేషన్ సరుకులు అందుతున్నాయా లేదని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విఆర్వోలు వెంకటరమణ , జాఫర్ ఉన్నారు.

మహాత్ముని స్ఫూర్తితో స్వచ్ఛ నెల్లూరు సాకారానికి కృషి

- జాతి పితకు నివాళులర్పించిన మేయర్, కమిషనర్

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: జాతిపిత మహాత్మా గాంధీ స్ఫూర్తితో పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ స్వచ్ఛ నెల్లూరు సాకారానికి నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది కృషి చేస్తున్నారని మేయర్ స్రవంతి, కమిషనర్ సూర్యతేజ తెలిపారు. గాంధీజీ 155వ జయంతి పురస్కరించుకుని కార్పొరేషన్ కార్యాలయ ప్రాంగణంలో మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి బుధవారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ మాట్లాడుతూ మహాత్ముని ఆశయాలను కొనసాగించడం ప్రతిఒక్కరు బాధ్యతగా భావించాలని, అహింసాయుతమైన గాంధీజీ అడుగుజాడల్లోనే దేశం సమోన్నత ఖ్యాతిని పొందుతుందని వివరించారు. మహాత్ముని ఆశయాలతో రూపొందించిన స్వచ్ఛ సర్వేక్షణ అభియాన్ కార్యక్రమం నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో విస్తృతంగా జరిగేలా ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బందిల సమిష్టి సహకారంతో భవిష్యత్తులో కార్పొరేషన్ మరింత ఉన్నతస్థాయికి చేరుకుంటుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ షేక్ సత్తార్ బాషా, నగరపాలక సంస్థ మేనేజర్ ఇనాయతుల్లా, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీ అనుబంధ సంఘాల

పార్టీ ప్రతిష్టపెంచేందుకు కృషి చేయాలి

42

విశాలాంధ్ర- బ్యూరో- నెల్లూరు : విజయవాడ తాడేపల్లి లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో వైసిపి అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిఅధ్యక్షతన జరిగినఈ సమావేశానికి వైయస్సార్సీపి విద్యా విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈసమావేశంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి మొత్తం 22 విభాగాలకు సంబంధించి రాష్ట్ర కార్యవర్గ కమిటీలను, జిల్లా కమిటీలను, నియోజకవర్గ కమిటీలను, మండల స్థాయి కమిటీలను మూడు నెలల్లోపు ఏర్పాటు చేసుకొని పార్టీని పటిష్టపరచాలని సూచించారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర స్థాయి కమిటీలను వారం రోజుల్లోపు వేయాలని జిల్లా కమిటీలన, నగర కమిటీలను అక్టోబర్ నెల చివరి నాటికి పూర్తి చేయాలన్నారు. మండలస్థాయి, నియోజకవర్గ స్థాయి కమిటీలను నవంబర్ చివరి నాటికి వేయాలని తెలిపారు. ప్రభుత్వంఅన్ని రంగాల్లో విఫలమవుతున్నందున దానినిప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అన్ని కమిటీలుపటిష్టంగా పనిచేయాలని జగన్మోహన్ రెడ్డి సూచించారని ఎమ్మెల్సీ చంద్రశేఖర్రెడ్డి తెలియజేశారు. ఇందుకు సంబంధించి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి విద్యారంగానికి సంబంధించి గత ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రస్తుత ప్రభుత్వం విద్యారంగం పట్లఅవలంబిస్తున్న నిర్లక్ష్యాన్ని ప్రజలకు తెలియజేసేందుకు సమాయత్తమవుతున్నామని తెలిపారు.ప్రభుత్వం పట్ల ఇప్పటికే ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తి ఉన్నదన్న విషయం అందరికి తెలిసిందేననిఅమ్మ ఒడి, ఫీజు రీయింబర్స్మెంట్, నాడు నేడు పనులు నిలిపి వేయడం ఇలా అనేక సమస్యల విషయంలో ప్రజల పట్ల ప్రభుత్వాన్ని ప్రశ్నించి ప్రజలకు న్యాయం జరిగేలా కృషిచేస్తానని చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

తాహసిల్దార్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు తాహసిల్దార్ కార్యాలయం లో బుధవారం గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి రెండు నిమిషాల పాటు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర కోసం గాంధీ చేసిన త్యాగాలను విస్మరించి ఉన్నారు .బ్రిటిష్ వారిపై ఆయన చేసిన పోరాటాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ బషీర్, రీ సర్వే తాహసిల్దార్ మంజుల వీఆర్వోలు నాగార్జునరెడ్డి, అఖిల్, శ్రీనివాసులు,బుజ్జియ్య, నాగేశ్వరరావు, శ్రీనివాసులు, భగవాన్, పెంచల బాబు, లాలు, శివప్రసాద్, వీఆర్ఏలు తిరుపాలు, రమేష్, పద్మమ్మ తదితర రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

బోగోలులో గాంధీజీకి ఘన నివాళి

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలంలో బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గాంధీజీకి ఘన నివాళి అర్పించారు ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పై కార్యక్రమంలో ఆయనతో పాటు మండల తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు

పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన కమిషనర్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకొని కందుకూరు మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను మున్సిపల్ కమిషనర్ కే అనూష సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కందుకూరు మున్సిపాలిటీ ప్రజల ఆరోగ్య విషయంలో పారిశుద్ధ్య కార్మికులు ముఖ్యపాత్ర పోషిస్తున్నారని వారిని సన్మానించుకోవడం మన కర్తవ్యం అని ఆమె అన్నారు. ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కాకుమాని రవణమ్మ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల పట్ల మున్సిపల్ కమిషనర్ చూపిస్తున్న ప్రేమ, ఆదరణకు మేము ఎప్పుడు బాధ్యులమై ఉంటామని ఆమె అన్నారు. మున్సిపల్ కమిషనర్ సన్మానించిన వారిలో పులి నాగేశ్వరరావు, ఏలూరి మాలకొండయ్య, ఎరుసు రాజు, మానికల అంకమ్మ రావు, పొట్లూరి నాగయ్య లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆర్ ఐ రాము, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాసులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

FLASH NEWS

Govt. Jobs కు Notification Released

Railways (NTPC) Degree, UG-11558 Vacancies.

CANARA BANK ఆఫీసర్స్ –3000 Vacancies.

SBI SO 1450 Vacancies.

NABARD ఆఫీసర్స్ OA - 108 Vacancies.

మరి ఎన్నో ప్రకటనలు విడుదలకు సిద్ధం

వివరాలకు

CVS ACADAMY

Sai Viswanatha Complex, Gandhi Bomma, Trunk Road, Nellore.

Phone No: 9110556249, 9490125965.